RNI NO : TELTEL/2023/88524

భయంతో ఉన్నవాళ్లు ఏదీ సాధించలేరు - రవీంద్రనాథ్ ఠాగూర్

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

ఆదివారం, 22 ఫిబ్రవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 96

## 'గృహలక్ష్మి' లో నిలిచిపోయిన

# ఇళ్లకు ప్రభుత్వం ఆర్థిక సాయం

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్ల లబ్ధిదారులకు తీపి కబురు అందించింది. గత ప్రభుత్వ హయాంలో సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ 3 లక్షలు సాయం అందించేలా గృహలక్ష్మి పథకం శ్రీకారం చుట్టింది. 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఇందిరమ్మ పథకం అమలు ప్రారంభించారు. దీంతో, గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఇళ్లు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. ఇప్పుడు వీరికి మద్దతు గా నిలుస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో సొంత ఇంటి కోసం గృహలక్ష్మి పథకం అమలు చేసింది. సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ 3 లక్షలు ఇచ్చేలా పథకాన్ని కొనసాగించింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ హౌసింగ్ స్కీం అమల్లోకి తెచ్చింది. దీంతో, గృహ లక్ష్మి లబ్ధిదారులు తిరిగి ఇందిరమ్మ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాడు గృహలక్ష్మి పథకంలో నిర్మాణం ప్రారంభించిన ఇళ్లు పెద్ద సంఖ్యలో మధ్యలోనే నిలిచిపోయాయి. అనేక మంది లబ్ధిదారులు గృహలక్ష్మి పథకంలో భాగంగా నిర్మాణం





ప్రారంభించిన ఇళ్లకు ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం వైపు చూస్తున్నారు. దీంతో.. తాజాగా ఆ ఇళ్లకు ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేస్తూ ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో గృహలక్ష్మి పథకం కింద నిధులు లేక నిలిచిపోయిన ఇళ్లకు ఆర్థిక సాయం అందుతుంది.

సంవత్సరాలుగా లబ్ధి దారుల నిరీక్షణకు ప్రభుత్వ తాజా నిర్ణయం తో తెర పడనుంది. దీని ద్వారా మధ్యలో నిలిచిపోయిన పిల్లర్లు, పునాదులు ఇక నుంచి నివాసయోగ్యమైన గృహాలుగా మారనున్నాయి. ప్రభుత్వం తాజా మార్గదర్శకాలుకాగా, ఈ నిర్ణయం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. నిలిచి పోయిన గృహలక్ష్మి నిర్మాణాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని కోణాల్లో పరిశీలించి ఆ తర్వాత ఇందిరమ్మ పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. కాగా.. ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాల ప్రకారం ఇంటి పునాది ప్రాంతం 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఉండాలని నిర్దేశించింది. అదే విధంగా గృహలక్ష్మి లబ్ధిదారుల బేస్‌మెంట్ తక్కువ ఉంటే దానిని 400 చ.అడుగులకు తేవటానికి మరి ంత పునాది బీమ్‌లను వేయాల్సి ఉంటుంది. అయితే, ఇది వరకే ఆ నిర్మాణాన్ని బేస్‌మెంట్ తీసుకెళ్లిన దృష్ట్యా వారికి ఆ దశ డబ్బులు చెల్లించరు. మిగిలిన రూ.4 లక్షలు దశల వారీగా ఖాతాలో జమ చేస్తారు. పై కప్పు లెవల్ వరకు అయితే రూ. లక్ష, స్లాబ్ పూర్తయితే రూ. 2 లక్షలు, మొత్త నిర్మాణం పూర్తయిన తర్వాత మరో

## రాజ్యసభ అభ్యర్థుల ఖరారులో బిగ్ ట్విస్ట్

# వైఎస్ బాటలో రేవంత్



హైదరాబాద్ :తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎవరికి ఛాన్స్ దక్కుతుంది. కొద్ది రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో ఇదే అంశం పైన చర్చ సాగు తోంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న లెక్కల ప్రకారం రెండు స్థానాలు అధికార కాంగ్రెస్ కు దక్కే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఒక స్థానం తిరిగి అభిషేక్ సింఘ్వీ కి రెన్యువల్ చేస్తారని.. రెండో స్థానంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఛాన్స్ దక్కుతుందనే ప్రచారం పార్టీ లో జరిగింది. అయితే, సీఎం రేవంత్ – పార్టీ హైకమాండ్ తో చర్చల వేళ ఈ అంచనాల్లో మార్పు జరిగినట్లు సమాచారం. అదే సమ యంలో రాజ్యసభకు పోటీ విషయంలో బీఆర్ఎస్ నిర్ణయం సైతం కీలకంగా మారు తోంది.తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ, బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి పదవీ కాలం ముగియటంతో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. మార్చి 16న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న పార్టీల బలం ఆధారంగా రెండు స్థానాలు కాంగ్రెస్ కు దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 40 నుంచి 41 మొదటి ప్రాధాన్యత ఓట్లు అవసరం. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఉన్న 64 మంది స్వంత ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీల నుండి చేరిన వారితో కలిపి మొత్తం బలం 75 దాటడంతో, ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవడానికి అవసరమైన 82 ఓట్లకు కాంగ్రెస్ సమీపం లో ఉంది. మజ్లిస్ మద్దతు ఎటూ కాంగ్రెస్ పార్టీకే లభిస్తుంది. అందుకే రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవటం దాదాపు ఖాయంగా ఉంది. అయితే, బీఆర్ఎస్ ఏం చేస్తుందనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. దీంతో, ఆ పార్టీకి ప్రస్తుతం ఉన్న 27 మంది బలం సరిపోదు. కాగా.. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీ ఓటింగ్ కు హాజరు కాకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి.దీంతో..రెండు స్థానాల విషయంలో కాంగ్రెస్ నాయకత్వం ఒకటి తిరిగి సింఘ్వీకి రెన్యువల్ చేయాలని

## ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనలు..

# తీవ్రంగా తప్పుబట్టిన కేటీఆర్

హైదరాబాద్ :ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 వేదికగా యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టడంపై బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలా ంటి గ్లోబల్ వేదికలను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యగా ఆయన అభివర్ణి ంచారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను ప్రపంచానికి చూపించే వేదికలు అని కేటీఆర్ తెలిపారు. అలాంటి వేదికలపై రాజకీయ నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అభిప్రాయ భేదాలు సహజమే అయినప్పటికీ.. ఎప్పుడు, ఎక్కడ నిరసన తెలపాలన్న విషయంలో బాధ్యత అవసరమని అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలన్నారు. వీటికి అంతర్జాతీయ సమ్మిట్ మాత్రం అనుకూలమైన స్థలం కాదని పేర్కొన్నారు.ఇక ఏఐ సమ్మిట్‌లో





తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్‌లో ద్వంద్వ వైఖరిఒకే వేదిక వద్ద శుక్రవారం జరిగిన ఈ రెండు సందర్భాలు రాహుల్‌గాంధీకి రేవంత్‌రెడ్డి ఏ స్థాయిలో గౌరవం ఇస్తున్నారో మరోసారి తెలియజెప్పాయి. ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు. ఏపీ సీఎం చంద్రబాబు ఎలాగూ ఈ సదస్సుకు హాజరయ్యారు. అక్కడితో ఆగకుండా అదే వేదిక మీది నుంచి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సమ్మిట్‌ను రాహుల్‌గాంధీ వ్యతిరేకిస్తున్నారనే ఆలోచనే లేకుండా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు అద్భుతం.. బ్రహ్మాండం అనేలా కొనియాడారు.ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై రేకెత్తుతున్న ఆందోళనలను రేవంత్‌రెడ్డి కొట్టిపారేశారు. అదేమంత పెద్ద సమస్య కాదని, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవిం చవచ్చుగానీ సరైన రీ–సిల్లింగ్, అప్–సిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతతంగా ఉంటాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం–రాష్ట్రాల సమన్వయంతో 'ఏఐ వార్ రూమ్' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

## అమెరికా దిగుమతులతో

# రైతాంగానికి తీవ్ర నష్టం

### : హరీష్‌రావు



హైదరాబాద్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరగబోతుందని మాజీ మంత్రి హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహి ంచిన అగ్రి షో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అమెరికాచేసుకున్న ఒప్పందం వల్ల ఆ దేశంలో పండిన సోయామక్కలు పత్తిలాంటివి ఎలాంటి టాక్స్ లేకుండా ఇండియాకు దిగుమతి అవుతాయని వెల్లడిం చారు. రూ. 45 లక్షల కోట్ల విలువైన మక్కజొన్న, పత్తి, సోయా అమెరికా మనకు పంపిస్తే మన దేశ రైతులు ఏం కావాలని ప్రశ్నించారు.సోయా పంటను ఎక్కువగా పండించే ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ రైతుల పరిస్థితి ఏం కావాలని అన్నారు. ఈసారి మన ప్రాంతాల్లో మక్కలు ఎక్కువ పండిస్తున్నారు. ఆ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారే ప్రమాదముందని వెల్లడించారు. విదేశాల నుండి వచ్చే పామ్ క్రూడ్ ఆయిల్ పైన 25 శాతం టాక్స్ ఉండేదని. నేడు 16 శాతానికి తగ్గించడం వల్ల ఇక్కడ రూ. 25వేలు ఉన్న పామ్ ఆయిల్ టన్ను రేట్ రూ. 21వేలకు పడిపోయిందని పేర్కొన్నారు. సుంకాలు తగ్గించడం వల్ల భారత రైతులకు ఏం లాభం జరుగుతుందో కేంద్రం

## పరువు నష్టం కేసులో కోర్టుకు

# రాహుల్ హాజరు



భివాండి: మహారాష్ట్రలో నమోదైన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారంనాడు బివాండీ కోర్టుకు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేష్ కుంటే వేసిన పరువు నష్టం కేసులో కొత్త పూచీకత్తు సమర్పించేందుకు రాహుల్ కోర్టుకు వచ్చారు. రాహుల్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సక్పాల్ పూచీకత్తు ఇచ్చారు. ఇంతకుముందు గ్యారెంటర్‌గా ఉన్న కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ చకుర్కర్ గత డిసెంబర్‌లో కన్నుమూశారు. దీంతో కొత్త పూచీకత్తును కోర్టుకు సమర్పించేందుకు రాహుల్ హాజరయ్యారు. లీగల్ ప్రొసీడింగ్స్‌లో భాగంగా తాజా బెయిల్ బాండుపై రాహుల్ సంతకం చేశారు. ఈ కేసులో కొత్త గ్యారెంటర్‌గా సక్పాల్ కూడా హాజరయ్యారు.రాహుల్ తరఫున న్యాయవాది నారాయణ అయ్యర్ మాట్లాడుతూ, బెయిల్ ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో జరగనున్న విచారణలకు రాహుల్ వ్యక్తిగతంగా హాజరుకావడం చెప్పారు.

## సుంకాల డబ్బును తిరిగివ్వండి

# ట్రంప్‌నకు అమెరికన్ల డిమాండ్



అమెరిక :సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతిదారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేది స్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరిం చాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి.సామాన్య వినియోగదారులకు రీఫండ్ దక్కుతుందాసుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో వివరిస్తున్నారు.

## మేడారం జాతరను యునెస్కో

# పరిధిలోకి తేవాలి



వరంగల్: మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజారతను ఇంటాంజియబుల్ ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించేట్టు కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కృషిచేయాని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క కోరారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ గిరిజన దేవతలు పేరుతో ముద్రించిన పుస్తకాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి దనసరి సీతక్క ఆవిష్కరించారు.ఐవమ్షు.యజూస్త్రఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాకతీయుల కాలం నాటి రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించేలా ట్రస్ట్ శ్రమించినట్టే ఈ మేడారం జాతర విషయంలో కూడా తగిన ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. మేడారం జాతర ఆసియాలోకెల్లా అతిపెద్ద గిరిజన జాతర అని, ఈ జాతర అనేక ప్రత్యేకతలతో కూడుకున్నదని అన్నారు. యునెస్కో పరిధిలోకి వచ్చేందుకు అవసరమైన అన్ని అర్హతలు ఈ జాతరకు ఉన్నాయన్నారు. వందల సంవత్సరాలుగా గిరిజన సంప్రదాయంతో జరుగుతున్న మేడారం జాతర ఎప్పటికీ చెక్కుచెదరని అపురూపమైన వారసత్వ సంపదగా అభివర్ణించారు.

# వైసీపీ మాజీ ఎంపీకి భారీ షాక్..వేలానికి ఖూనదీ ఆస్తులు

### – మెరిడియన్ స్కూల్

కర్నూలు:కర్నూలు మాజీ ఎంపీ, వైసీపీ కీలక నాయకురాలు బుట్టా రేణుకకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వ్యాపార రంగంలోనూ రాణిస్తున్న ఆమె కుటుంబం తీసుకున్న భారీ రుణాలు ఇప్పుడు వారి ఆస్తుల వేలానికి దారితీశాయి. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించ కపోవడంతో,ఆ సంస్థ ఆమెకు చెందిన కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను వేలం వేయాలని నిర్ణయించింది. కొంత కాలంగా వాయిదాల చెల్లింపులు నిలిచిపోవడంతో వడ్డీతో కలిపి ఈ బకాయిలు ఏకంగా రూ.782.07 కోట్లకు చేరుకున్నాయి. రుణ పరిష్కారం కోసం గతంలో నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇరువర్గాల మధ్య ఎలాంటి ప్రత్యామ్నాయ ఒప్పందాలు కుదరకపోవడంతో ఎల్ఐసీ సంస్థ చివరకు వేలం ప్రక్రియను వేగవంతం చేసింది.ఖూనదీలో ఆస్తుల వేలంఈ వేలం ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కేపీహెచ్ కాలనీలోని ఆస్తులను విక్రయానికి ఉంచారు. కేపీహెచ్‌బీ ఫేజ్–6, సర్వే నంబర్



1009లో ఉన్న సుమారు 3,833.28 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయనున్నట్లు రా×జ హౌసింగ్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, ప్రస్తుతం విద్యాసంస్థ కూడా ఉంది.

# అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి

- గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ








**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి -21**
పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలివిద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్నికల కమిషనర్ను కలిసిన టిఆర్ఎస్ నాయకులు



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీ నేతలు. ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లిలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల కమిషనర్ ను బీఆర్ఎస్ నేతలు కోరారు.

# గడువు ముగిసిన మందులు ఇచ్చిన వైద్యులు.. 6 నెలల బాబు మృతి




**బండ్లగూడ జాగీరు** – సన్ సిటి పరిధిలో రాము అనే 6 నెలల బాబుకు జ్వరం రావడంతో సమీపంలోనిక్రియాన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లిన తల్లిదండ్రులుఅక్కడ వైద్యులు గడువు ముగిసిన మందులు ఇచ్చినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణలుమందులు ఇచ్చిన కొద్దిసేపటికే ఆరోగ్యం విషమించి మృతి చెందిన బాలుడుఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని, సంబంధింత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత కుటుంబసభ్యులుఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన స్థానికులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

# 23న కేంద్ర బృందం పర్యటన







కేంద్ర పథకాల అమలు తీరుతెన్నులను, తద్వారా ప్రజల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, తదితర అంశాలను, లక్ష్యాల చేరువ వంటిని పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద.. దేశవ్యాప్తంగా 5 జిల్లా లు ఎంపిక కాగ అందులో జనగాం ఒకటి ఆర్ పి ఆర్ పి కార్యక్రమం కింద 48 కేంద్ర పథకాల అమలు ను సమగ్రంగా పరిశీలించెందుకు..ఈ నెల 23వ తేది (సోమవారం) కేంద్ర బృందం జిల్లా లో పర్యటించనున్నారు ఈ నేపథ్యంలో.... వివిధ శాఖ లు చేపట్టవల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఇప్పటి వరకు అందించిన పథకాలు పురోగతి, పూర్తి వివరాలు, సమాచారం సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లాలో పర్యటించి గ్రామీణ సమృద్ధి, స్థితిస్థాపకత కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వము పథకాల అమలు తీరును పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాల్లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పెంచే లక్ష్యంతో, యువతలో నైపుణ్యం, సాంకేతికత, పెట్టుబడి ద్వారా వ్యవసాయ నిరుద్యోగాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది, ముఖ్యంగా గ్రామీణ మహిళలు, యువత, చిన్న రైతులను బలవంతపు వలసలను తగ్గించడానికి లక్ష్యంగా చేసుకు పథకాలు ఉపయోగపడుతాయని తెలిపారు.
ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను, ప్రధాన మంత్రి కిసాన్ మంధన్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన , మహిళా మరియు శిశు అభివృద్ధి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ , పెన్షన్ యోజన (ఏపీ వై) వంటివి మొత్తం 48 పథకాలకు సంబందించి.. జిల్లాలో అమలు చేస్తున్న పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలని సంబందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, అలాగే రైతులు, రైస్ మిల్లర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో, రైతులు, మహిళలతో నేరుగా కలిసి ముచ్చటిస్తారని తెలిపారు. పక్క ప్రణాళిక ప్రకారం అన్ని వివరాలను సిద్ధంగా చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వసంత,జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, వివిధ శాఖ ల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అయేషా మీరా కేసు క్లోజ్

**నేటి ప్రభాత దర్శిని ప్రత్యేక ప్రతినిధి**




19 ఏళ్లుగా తల్లిదండ్రులు చేస్తున్న న్యాయపోరాటం వృధాఆధారాలు లేవని కేసు కేసు క్లోజ్ చేసిన సీబీఐఅసలు దోషి ఎవరో తేల్చలేక చేతులెత్తేసిన సీబీఐ
హైకోర్టు ఆదేశాలతో 2019లో రంగంలోకి దిగిన సీబీఐఆరేళ్ల పాటు దర్యాప్తు చేసిన సీబీఐతమకు ఎలాంటి కొత్త ఆధారాలు లభించలేదన్న సీబీఐ
2007 డిసెంబర్ 27న కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఉమెన్స్ హాస్టల్‌లోదారుణ హత్యకు గురైన అయేషా మీరా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న సత్యంబాబు విడుదల రీ పోస్టుమార్టం కోసం సేకరించిన తమ కూతురి అవశేషాలు ఇవ్వాలన్న అయేషా మీరా తల్లిఈనెల 27న అయేషా మీరా అంత్యక్రియలు మత ఆచారం ప్రకారం నిర్వహించాలన్న సీబీఐ కోర్టు

# వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**అధికారులకు ఆదేశం..**
**ప్రాజెక్టుల భూసేకరణ పై**
**అధికారులతో సమీక్ష..**



జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్స్, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్స్ చొక్కా రావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి భూ సేకరణ ఎంతవరకు పూర్తయింది.. అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పనుల పురోగతి స్పీడ్ అప్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని వాటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి ప్రాజెక్టుల పనులు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ విషయంలో జాప్యం ఎక్కడా జరగకుండా త్వరగా చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అదనపు పనులు కెనాల్స్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని ఆ దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతు ప్రకాష్, డిఈ ప్రశాంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వడియారం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**చేగుంట ఫిబ్రవరి 21 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు మాట్లాడుతూ మాతృభాషలో విద్య బోధన జరిగినప్పుడే విద్యార్థులకు విషయాలపై పూర్తి అవగాహన కలుగుతుందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మాతృభాష పట్ల మమకారం పెంచుకోవాలని భాష సంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు, ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తి లో. పంచముఖ హనుమాన్ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్....



**జగద్గిరిగుట్ట:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తి. అభయాంజనేయ స్వామి ఆలయంలో పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. పాపిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాపయ్య గౌడ్. సింగిరెడ్డి మల్లారెడ్డి. వెంకటేష్. యాదగిరి. శ్రావణ్. సుభాష్ గౌడ్. శ్రీనివాస్. రాఘవేందర్. సునీల్ రెడ్డి. రాజు. .. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వటపత్రశాయి అలంకారంలో నృసింహుడు.. వైభవంగా కొనసాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం వటపత్రశాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. రాత్రి హంస వాహనంపై స్వామివారు ఊరేగనున్నారు. బ్రహ్మోత్సవాలు, వీకెండ్ కావడంతో యాదగిరిగుట్టకు భారీగా భక్తులు తరలివచ్చారు. కాగా, లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు





# ఓపెన్ ఇంటర్ పరీక్షల టైమ్‌టేబుల్ విడుదల..



**హైదరాబాద్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2026 సంవత్సరానికిగానూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్‌టేబుల్‌ను విడుదల చేసింది. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఇప్పుడు పూర్తి షెడ్యూల్‌ను చూసుకోవాలని సూచించింది. షెడ్యూల్‌ను పూర్తిగా తేదీల వారీగా పరిశీలించుకోవాలని పేర్కొన్నది.తాజా టైమ్‌టేబుల్ ప్రకారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# కామారెడ్డిలో హైటెన్షన్.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర బీజేపీ, కాంగ్రెస్ నేతల ఫైట్



**కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించారు.ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశు మందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు.మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# సిద్దిపేట కలెక్టరేట్‌లో రైతు మృతిపై నివేదిక పంపించండి.. చీఫ్ సెక్రటరీకి ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశం




**కాళేశ్వరం:** కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంలో భాగంగా రామకృష్ణయ్య (55) అనే రైతు తన రెండు ఎకరాలు భూమిని ప్రభుత్వం తీసుకోగా.. దానికి సంబంధించిన 29 లక్షల భూ పరిహారం కోసం గత సంవత్సరం సిద్దిపేట కలెక్టరేట్‌కు వెళ్లి అధికారులు సరిగా స్పందించకపోవడంతో కలెక్టరేట్‌లో అధికారుల కోసం రోజుల తరబడి తిరుగుతూ, వేచి చూస్తూ ఆగస్టు 21న కలెక్టర్‌లోనే గుండె పోటుతో ప్రాణాలు విడిచిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది, సామాజికవేత్త కారుపోతుల రేవంత్ గౌడ్ రైతు మృతి ఘటనపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని.. బాధిత కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) లో ఫిర్యాదు చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా భూపరిహారం కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్న మిగతా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా పరిహారం త్వరితగతిన అందించాలని, ప్రభుత్వ కార్యాలయంలో బాధితులపై నిర్లక్ష్యం వ్యవహరించకుండా వారి వయసు రీత్యా వారికి తగిన గౌరవం ఇవ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ రైతు మృతి ఘటనపై తక్షణమే విచారణ చేపట్టిబాధ్యులపై తీసుకున్న చర్యలు, బాధిత కుటుంబానికి అందిన నష్టపరిహారం, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నివేదికను నాలుగు వారాల్లోపు కమిషన్ కు సమర్పించాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేసింది.

# బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

## : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**మంచిర్యాల :** జిల్లాలోని క్యాతనపల్లిలో బాల్కసుమన్ పాటు బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌డిమాండ్ చేశారు.శనివారం బీఆర్ఎస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు,చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేని శంకర్ మాట్లాడారు.క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నాడని ఆరోపించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులలో బీఆర్ఎస్, సీపీఐ కూటమి 14 వార్డులు గెలుచుకోగా ప్రజాస్వామ్యబద్ధంగా జరుగవలసిని చైర్మన్ ఎన్నికను మంత్రి వివేక్, ఎంపీ వంశీ అడ్డుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ డమ్మీ కమిషన్ మారిందని,బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై మంత్రి వివేక్ ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. క్యాతన పల్లి మున్సిపాలిటీ చేజిక్కించు కావాలన్న కుట్రలతో బీఆర్ఎస్, సీపీఐ కూటమి కౌన్సిలర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.మంత్రి వివేక్ ఆదేశాలతో సింగరేణి అధికారులు క్యాతన పల్లి మున్సిపాలిటీ 11 వ వార్డు కౌన్సిలర్ భీమాగౌడ్ ఇంటిపై దాడి చేసి, కుటుంబసభ్యులపై దౌర్జన్యం చేశారని తెలిపారు. భీమాగౌడ్ తో కుటుంబానికి బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ రాజ్యాంగం పట్టుకొని తిరుగుతున్న రాహుల్ గాంధీకి రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.మంత్రి వివేక్ రేవంత్ తో తిరిగి దొంగలా మారిండని,సింగరేణి అధికారులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు పనిచేస్తున్నారని విమర్శించారు. చెన్నూరు నియో జకవర్గంలో ఎమర్జెసి పాలన నడుస్తున్నదని ఆరోపించారు.టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమాగౌడ్ కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు.



# అట్టహాసంగా నమస్తే తెలంగాణ , తెలంగాణ టుడే ఆటో షో



**నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ మైదానంలో నమస్తే తెలంగాణ తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఆటో షో అట్టహాసంగా ప్రారంభమైంది. రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఆటో షోలో మొత్తం 14 ఆటోమొబైల్ కంపెనీల స్టాళ్లు ఏర్పాటయ్యాయి. ద్విచక్ర వాహనాలు, అధునాతన ఫీచర్లతో కూడిన కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలు ఆటో షోలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
ఆదివారం, 22 ఫిబ్రవరి 2026

# ఏఐ పై మాజీ ఉప రాష్ట్రపతి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** సాంకేతికతలో వడివడిగా దూసుకెళ్తున్న కృత్రిమ మేథస్సు పై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ అంటే భయ మేస్తుందని, వింటేనే వణుకు పుడుతోందని ఆయన పేర్కొన్నారు.విజయవాడలోని పర్వ తనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విధ్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐతో మానవ సంబంధాలు మంటగలిసి పోతాయోమోనని భయమేస్తోందని, వావివరుసలు ఎక్కడ మరిచిపోతారెమోనన్న భయం నాలో ఉందని అన్నారు. దీనికి పరిష్కార మార్గాన్ని ఆయన సూచించారు.విధ్వేషాలు రెచ్చగొట్టకుండా ఏఐని కట్టడి చేయాలని, ఏఐపై ఉన్న భయాలు తొలగించి ఏఐని అదుపులోకి చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. నైతిక పద్ధతుల్లో విలువలతో కూడిన సాంప్రదాయబద్ధంగా ఏఐని ఎలా ఉపయోగించుకోవాలన్నది సవాలేనని అన్నారు. లేని పక్షంలో ఏఐ మహాభూతమై సమాజాన్ని సంక్షోభమార్గంలో తీసుకు వెళుతుందని వెల్లడించారు.ఏఐ వల్ల మానవాళికి నష్టం జరుగకుండా ప్రధాని మోదీ పలు సూచనలు చేశారని వివరించారు. సమాజం కూడా ఎప్పటికప్పుడూ స్పందించి పలు సూచనలు చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్రమోదీ, ఏపీలో చంద్రబాబు నాయుడు ఏఐని టెక్నాలజీని ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు. రాజకీయ నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వాళ్లంతా ఓడిపోయారని అన్నారు.

## తిరుమల, తిరుపతి దేవస్థానానికి హైదరాబాద్

# భక్తుడు భారీ విరాళం




**తిరుమల :** వడ్డీకాసులవాడు వేంకటేశ్వరస్వామికి హైదరాబాద్ కు చెందిన శివకోటి సిద్ధార్థ అనే భక్తుడు భారీ విరాళానాన్నిఅందజేశారు. శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించి తన భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీకలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 68,156 మంది భక్తులు దర్శించుకోగా 28,295 మంది తలనీలాలు సమ ర్పించుకున్నారు. భక్తులు కానుకల వల్ల హుండీకి రూ. 3.46 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

# సమాచార హక్కు దరఖాస్తుల్లో కీలక మార్పు-ఇకపై ఇలా-సర్కార్ జీవో..




**ఢిల్లీ:**సమాచార హక్కు చట్టం ప్రకారం విధిగా ఇవ్వాల్సిన సమాచారాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తాజాగా కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది. వీటిని రాష్ట్రాలు తప్పకుండా అమలు చేయాలని సూచి ంచిం ది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కూడా సమా చార హక్కు చట్టం ప్రకారం సమా చారం కోరుతూ వచ్చే దరఖాస్తులు, అప్పీళ్ల నిర్వహణ విషయంలో ఆర్టీఐ ఎం ఐఎస్ పేరుతో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది .ఫిబ్రవరి 18వ తేదీ నుంచి దీన్ని అమల్లోకి తెస్తున్నట్లు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు చేస్తే.. ఎస్మెమ్మెస్, ఈ-మెయిల్స్ ద్వారా అప్ డేట్స్, 30 రోజుల్లో ప్రాథమిక సమాచార అధికారి (పీఐవో) నుంచి సమాధానం వస్తాయి.దీనిపై అవసరమైతే ఫస్ట్ అప్పీలు, సెకండ్ అప్పీలు కూడా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. అలాగే వీటికి టైమ్ లైన్స్ కూడా ఇచ్చారు. జిల్లా నోడల్ ఆఫీసర్ అయితే 5 రోజుల్లో దరఖాస్తు ఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది. పీఐవో అయితే 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. ఎఫ్ఏఏ అయితే 30 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి. సెకండ్ అప్పీల్ విషయంలో 90 రోజుల్లో దాఖలు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తుల్ని ఇంటి దగ్గరి నుంచే ఆన్ లైన్ లో చేసుకోవడంతో పాటు ట్రాకింగ్, అప్పీల్ కూడా చేసుకునే అవకాశం ఉంటుంది.

# తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఇకపై..



**తిరుపతి:**తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు రైల్వే అధికారులు శుభవార్త అందించారు. రైళ్ల రాక పోకలను మరింత మెరుగుపర్చే దిశగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. తిరుపతి- రామేశ్వరం మధ్య రాకపోకలు సాగించే ఎక్స్ ప్రెస్ ఫ్రీక్వెన్సీని పెంచారు. అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన తిరు పతి రూట్ లో వేలాదిమంది భక్తులు, ఇతర ప్రయా ణికులకు రవాణా సౌకర్యాన్ని అందు బాటులోకి తీసుకొచ్చే క్రమంలో ఈ తాజా చర్య లు తీసుకున్నారు.తిరుపతి- రామేశ్వరం మధ్య నడిచే మీనాక్షి ఎక్స్ ప్రెస్ ఇకపై వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం మూడు రోజుల పాటు మాత్రమే రాకపోకలు సాగిస్తూ వస్తోంది. చాలాకాలంగా ఉన్న డిమాండ్ ఇది. తమిళనాడు చిట్టచివరి ప్రాంతం నుంచీ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుపతికి నేరుగా రైలు కనెక్టివిటీ కల్పించే ఎక్స్ ప్రెస్ ఇది. ప్రయాణికుల నుంచి అంచనాలకు మించిన ఆదరణ ఉండే రైలు ఇది.దీని ఫ్రీక్వెన్సీని పెంచాలని, వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల నుండి పలు విజ్ఞప్తులు అందాయి. వీటిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై తాజాగా రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. మార్చి 3వ తేదీ నుంచి ఈ ఎక్స్ ప్రెస్ వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది.నంబర్ 16780 రామేశ్వరం - తిరుపతి ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం గురు, శుక్ర, ఆదివారాల్లో నడుస్తోంది. కొత్తగా మంగళవారం కూడా తోడైంది.

# ఏపీలో కాంగ్రెస్ కార్యాలయాలపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి




**అమరావతి :**ఏపీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే కూటమి వర్సస్ వైసీపీ మధ్య రాజకీయం పతాక స్థాయికి చేరింది. ఇదే సమ యంలో ఢిల్లీలో చోటు చేసుకున్న పరిణామాలు ఏపీలోని పలు జిల్లాల్లో ప్రభావం చూపించాయి. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన నిరసన పైన బీజేపీ సహా పలు పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వైసీపీ, బీఆర్ఎస్ నేతలు సైతం ఈ తీరును తప్పు బట్టారు. కాగా.. తాజాగా ఏపీలోని కాంగ్రెస్ కార్యా లయాల పైన బీజేపీ మద్దతు దారులు దాడులు చేయటం సంచల నంగా మారింది .తాజాగా ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు చొక్కాలు లేకుండా సదస్సు జరుగుతున్న ప్రాం తంలో చేసిన నిరసన.. ఆ తరువాత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల వ్యవహారం కలకంగా మారింది. ఈ అంశం పైన బీజేపీ నేతలు సీరియస్ గా స్పందించారు. యూత్ కాంగ్రెస్ తీరును తప్పు బట్టారు. ఈ వ్యాఖ్యలు ఏపీలో ఉద్రిక్తతకు దారి తీసాయి. ఏపీలోని పలు జిల్లాల్లో బీజేపీ యువమోర్చా శ్రేణులు కాంగ్రెస్ పార్టీ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం చేసుకుంది. కార్యాలయాలపై దాడులకు దిగాయి. కాగా . గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ కార్యాలయంపై రాళ్లు, కోడి గుడ్లతో బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీవర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీపై దాడి జరిగినట్లు ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిగా బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెసు కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసుల తీరుపై మస్తాన్ వలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీస్‌లపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తారా అంటూ మండి పడ్డారు.దాడుల పై షర్మిల సీరియస్అదే విధంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కోడిగుడ్లు, టమో టాలతో కాంగ్రెస్ పార్టీ ఆఫీసుపై రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, అనుచరులు దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు గేటు ధ్వంసం చేసి ఫ్లెక్సీలను చింపేశారు. దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద భారీగా పోలీసులు మోహరించారు. విజయనగరం

# ఏపీలో డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీల జారీలో కీలక మార్పు-త్వరలో జారీ..




**అమరావతి :**ఏపీలో వాహనదారులకు జారీ చేసే డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ల సర్టిఫికెట్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల్ని వాహనదారులకు జారీ చేస్తుండగా.. వాటి స్థానంలో తక్కువ ఖర్చుతో మరో మార్పు తీసుకొస్తున్నారు. ఇది వెంటనే అమల్లోకి రాబోతోంది. దీంతో గతంలో జారీ అయిన కార్డుల స్థానంలో వీటిని తీసుకునే అవకాశం కల్పించడంతో పాటు కొత్త కార్డుల్ని సైతం ఇదే విధానంలో జారీ చేయబోతున్నారు.కొత్త వాహనాలు కొనుగోలు చేసినప్పుడు జారీ చేసే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ)కార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ పాసయిన తర్వాత జారీ చేసే స్మార్ట్ కార్డుల్ని గతంలో చిప్ ఆధారిత వ్యవస్థలోకి మార్చారు. దీంతో ఈ స్మార్ట్ కార్డులపై చిప్ కనిపించేది. ఇందులోనే సదరు కార్డుకు సంబంధించిన డేటా అంటే స్టోర్ అయ్యేది. కానీ ఇప్పుడు చిప్ స్థానంలో క్యూఆర్ కోడ్ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వానికి డబ్బులు ఆదా కాబోతున్నాయి.గతంలో తీసుకొచ్చిన చిప్ ఆధారిత విధానంలో ప్రతీ ఆర్సీ లేదా డీఎల్ స్మార్ట్ కార్డు కోసం రూ.200 ఫీజు, పోస్టల్ ఛార్జీలు రూ.35 కలిపి రూ.235 ముందుగానే వసూలు చేసేవారు. కానీ కార్డులు మాత్రం ఇళ్లకు వచ్చేవి కావు. ఆ తర్వాత 2023 నుంచి వాహనదారుల నుంచి ఈ ఛార్జీలు వసూలు చేయడం మానేసి, కార్డులు జారీ చేయడం కూడా మానేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాగానే 2024 అక్టోబర్ 1 నుంచి మళ్లీ ఈ ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

# వేసవిలో తిరుమలకు వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 57,682 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 27,020 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.65 కోట్ల రూపా యల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అంది ంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. కృష్ణ తేజ గెస్ట్ హౌస్ వరకు క్యూ లైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది.వేసవి సెలవుల్లో తిరు మలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ చర్యలు చేపట్టింది. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికలను రూపొందించుకుంటోంది. దీనిపై టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు- మూడు సంవ త్సరాల వేసవి డేటాను పరిగణనలోకి తీసుకుని భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, మంచినీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్ వేయాలని నిర్ణయించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయనున్నారు. నడ కదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేస్తారు.వేసవిలో కంపార్ట్ మెంట్లు, క్యూలైన్లల్లో ఈవో తెలిపారు.

# వేసవి సెలవుల్లో తిరుమలకు పెరగనున్న రద్దీ..
# వేగంగా దర్శనాలు పూర్తయ్యేలా టీటీడీ ఏర్పాట్లు



**తిరుమల:** వేసవి సెలవుల నేపథ్యంలో తిరు మలకు భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉం చుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెం కయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో వేసవి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గత రెండు మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లుగా తెలిపారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెంకయ్య చౌదరి వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్--అవుట్ ఫ్లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని వివరించారు.
వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో
ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA